# కొలతమదాటనికథ

## బేవార్స్

జనాభా సమస్యకి అద్దం పడుతూ రయ్ మంటూ దూసుకువచ్చి ఆగింది సూపర్ డీలక్స్ బస్.

బస్ ఆగటం ఆలస్యం— రిక్షా వాళ్ళు ప్యాసింజర్ల వేట ప్రారంభిస్తారు.


"ఆ ఎర్ర చొక్కా బాబుని నేనడిగాను."

"పిల్లలున్నావిడని మీరడక్కండి!"

"ఆ సూట్ కేస్ బాబుని నేనడుగుతాను."

ఇలా ముందుగా రిజర్వేషన్లు చేసుకోవటం— ఎప్పుడన్నా ఆ రిజర్వేషన్లు అమలులోకి రాకపోతే పోట్లాటలు— అంతా మామూలే.

"సూపర్ డీలక్స్ బస్సులో కూడా స్టాండింగే"— అని విసుక్కుంటూ ఓ పాసింజర్ దిగుతున్నాడు — తోసుకొని....తోసు



కొని...."

నోట్లో చుట్టల్ని విసిరి పారేసి రిక్షా వాళ్ళంతా బస్సు దగ్గిర గుమిగూడారు.

ఆ రష్‌లో ఎవరు దిగుతున్నారో తెలీటం లేదు ...

"తప్పుకోండి.... తప్పుకోండి" అనే కండక్టరు మాట కాబోలు వినిపిస్తోంది.

సూపర్ డీలక్స్‌లో దిగిన పాసింజర్లు గ్యారంటీగా రిక్షాఎక్కుతారని రిక్షా వాళ్ళ ప్రగాఢ విశ్వాసం.

ఎలాగైతేనేం.... సూపర్ డీలక్స్ నుంచి సూట్ కేస్‌తో ఓ పాసింజరు దిగుతున్నాడు.

అంతే....

ఆ పాసింజర్ని చూసి రిక్షావాళ్ళంతా మొహాలు తిప్పుకొని చల్లగా వాలుగు ప్రక్కలకి జారుకుంటున్నారు....

ఎందుకంటే బస్సు దిగిన పాసింజరు ...గ్ ఇన్‌స్పెక్టర్!!

...ల్లూర్, వసుము

"ఊర్లో సంబంధం. పిల్ల లక్షణంగా పెద్ద కంపెనీలో పని చేస్తోంది నెలకి రెండు వేల రూపాయలు జీతం ఉన్న దాంట్లో ముదు. ముచ్చట జరపకపోరు కట్న మంటారా— ఏదో ముట్టచెబుతారుగాని ఏమీ లేకుండా ఆ యింటి నుంచి యీ యింటికి దొర్లించేయరు. పిల్ల కాస్త నలుపే అనుకోండి. అంతమాత్రాన్న!! మన వాడు తెల్లగా వుంటాడుకదా! ఇంక వాళ్ళకి పుట్టే పిల్లల సంగతంటారా. మనవాడి రంగులోనే ఉండవచ్చుకదా! నాకు తెలియక అడుగుతాను కాని. నాలో ఏం అందం చూసి నన్ను చేసుకున్నారు. ఇకపోతే వయస్సుల్లో తేడా ఒక్క సంవత్సరమేనా పూర్తిగా లేదనేకదా! అయినా యీ రోజుల్లో పాత కాలంలోలాగ ఎనిమిది. పది సంవత్సరాలు తేడా ఉండాలంటే అయ్యే పద్దతా చెప్పండి. ఈ సంబంధం ఖాయం చేసుకోవడం అన్ని విధాలా మంచిది.తరువాత మీరు. మీ సుపుత్రుడు ఆలోచించుకోండి" భార్య సూర్య కాంతం మాటలు విని భుజంగరావు ఆశ్చర్య పడిపోయాడు. తల్లేనా యిలా మాట్లాడేదని శ్రీధర్ దిగ్భ్రాంతి చెందాడు.

ఇప్పటికి ఎన్నో సంబంధాలు చూసి. ముక్కు వంకరనో. పొట్టిగా వుందనో. కట్నం సరిపోదనో. లేకపోతే చాయతక్కువనో. పీలగా వుందనో.వయస్సు హెచ్చనో యేదో ఒక వంక పెట్టి ఏ సంబంధాన్నీ పడ నివ్వని సూర్యకాంతం యిలా మాట్లాడుతోందంటే ఆశ్చర్యమేకదా మరి. ఆమెఅలా అనడమేమిటి భుజంగరావు (మళ్ళీఆలస్యం చేస్తే భార్య మనసెక్కడ మార్చేసుకుంటుందో అన్న భయంతో) వెంటనే ముహూర్తం పెట్టించడానికి శాస్త్రిల్లింటికి పరుగెత్తాడు. హమ్మయ్య. యిన్నేళ్ళకి బ్రహ్మచర్యం నుంచి విముక్తి కాబోతున్నా నన్న ఆనందంతో శ్రీధర్ స్నేహితులతో సినిమా చూడ్డానికి దౌడు తీసాడు.

పిల్ల నచ్చింది.ముహూర్తంకూడా పెట్టి చేసారని తెలిసిన పిల్ల తల్లిదండ్రులు రామలక్ష్మి. రంగనాధం పొందిన ఆనందం! చెప్పలేం. తల్లికి మాత్రం పెళ్ళి మూడు వారాలే వుంది.ఎలాగ పనులన్నీ చేసుకోవడమని బెంగ పట్టుకుంది.

రంగనాధం కలక్టర్ ఆఫీసులో గుమస్తాగా పనిచేసి రిటైర్ అయి పెన్షన్ రాళ్ళతో జీవితాన్ని నెట్టుకొస్తున్న ఒక సామాన్య జీవి. అయితే తెలివిగా కూతురు రజనికి ఎమ్.ఎ. వరకూ ఎలాగో కష్టపడి చెప్పించాడు. రజని కూడా ఎంతో కృషిచేసి ఫస్‌క్లాసులో పాసైంది. తన స్నేహితురాలి సహాయంతో కంపెనీలో ఉద్యోగం సంపాదించింది. అయితే రామలక్ష్మికిగాని. రంగనాధానికిగాని కూతురు చేత ఉద్యోగం చేయించి కాలం వెళ్ళబుచ్చటం ఏమాత్రం యిష్టంలేదు. ఎంత వేగంగా రజనికి మంచి సంబంధంచూసి ఒక యింటిదాన్ని చేద్దామా అని నానాతిప్పలు పడ్డ ఆ దంపతులకి




యిన్నాళ్ళకి ఆ శుభ సమయం దగ్గర పడింది. ముహూర్తానికి పెళ్ళి అయి రజని అత్తారింటికి చేరుకుంది. సూర్యకాంతం కన్న కూతుర్ని చూసుకున్నట్టు ఎంతో ఆప్యాయంగా చూసుకోసాగింది. "పాపం ఆఫీసులో కష్టపడి చాకిరీ చేసి వస్తావు. వంట. యింటి పనులు నే చేసుకుంటాగాని. నువ్వు. మా వాడు అలా తిరిగిరండి" అనే అత్తగారి మాటలకి రజని ఎంతో మురిసిపోయేది.

ఫస్టు తారీఖు వచ్చింది. రజని ఆఫీసు నుంచి యింటికి రాగానే గుమ్మం వద్ద నిలబడ్డ అత్తగారు. "ఏమ్మా యీ రోజు జీతాలిచ్చారా"అని లౌక్యంగా అడగ్గానే హేండ్ బ్యాగ్‌లోంచికవరుతీసిఅత్తగారికిచ్చిలోపలికి వచ్చింది రజని.కవరులో నోట్లనిలెక్క పెట్టిన సూర్యకాంతం సూరేకారం అయింది."నెలకి రెండువేల రూపాయల జీతమని ఆశపడి నిన్ను మా వాడికి చేసుకుంటే ముష్టిమూడు వందల రూపాయిలు నా ముఖాన్న కొడతావా? మిగిలినదేమైనట్టు" అంటూ అత్త గారు చిందులు త్రొక్కటం చూసి బిక్క మొహంతో!" ఇన్‌కమ్‌టాక్స్. ప్రొఫెషనల్‌టాక్స్. పి. ఎఫ్. ఇన్సురెన్స్ ప్రీమియమ్. ఇంటికి పెళ్ళికి చేసిన అప్పులమీద ఇన్స్టాల్ మెంట్స్. ఫెస్టివల్ ఎడ్వాన్స్ రికవరీలు పోగా అంతే వచ్చిందండి" అంది రజని. సూర్యకాంతం మొహానికి గ్రహణం పట్టింది.